తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
27 మార్చి 2025
పేజీలు : 8
Follow :

## రెవెన్యూ అధికారులు విధులను
# పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపుకు కట్టుదిట్టమైన చర్యలు

పురపాలక భవన పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి



**మంథని, (జనంసాక్షి) :** రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవన పనులను పరిశీలించారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్షిస్తూ.. జాతీయ రహదారి 163 జీ క్రింద ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సేకరించిన భూములలో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోరు బావులు, చెట్లు, ఇతర నిర్మాణాలకు పరిహార నిధులు ప్రతిపాదనలను సంబంధిత అధికారులు వెంటనే జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. డివిజన్ పరిధిలో భూ శుద్ధీకరణ సమయంలో జరిగిన తప్పుల సరి చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. నీటిపారుదల శాఖ

మిగతా2లో



### ప్రజలంతా సేంద్రియ ఆహారాన్ని
# అలవాటు చేసుకోవాలి

### కొత్తపల్లిలో రైతు వారదిని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి..

**కరీంనగర్ బ్యూరో, మార్చి 26 (జనంసాక్షి) :** సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యంతో పాటు పోషకాలను అందిస్తాయని కాంగ్రెస్ నాయకులు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు వారది కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. దేశ విదేశాల్లోని ప్రజలందరూ ఆరోగ్యకరమైన వాతా వరణాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పలు పంటలను వినియోగించాలని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సైతం సేంద్రియ ఆహారానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ.. సేంద్రియ ఆహారం పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. సేంద్రీయ ఎరువులను పండించే రైతుల్లో విశ్వాసం నింపుతున్నారని తెలిపారు. ప్రజలందరూ సేంద్రియ ఆహారాన్ని అలవాటుగా చేసుకోవాలని, ముఖ్యంగా మిల్లెట్స్ చాలా క్రేజ్ ఉందని ఈ మిల్లెట్స్ ద్వారా చాలామందికి రోగ నిరోధక శక్తి పెంపొందించడమే కాకుండా ఆయుష్షును సైతం ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాల్ నిర్వాహకులు మధు, ప్రముఖ సామాజిక కార్యకర్త నాగి శేఖర్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న హుండీ ఆదాయం 1 కోటి..



**మల్యాల ప్రతినిధి,మార్చి 26 (జనంసాక్షి):** స్థానిక కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ,హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. శ్రీ లలిత సేవా ట్రస్ట్ వారిచే (12) హుండీలు గడిచిన (55) రోజులకు గాను లెక్కించగా హుండీ ఆదాయము రూ? 01,09,13,339/- లు వచ్చినవి. హుండీలు లెక్కింపు చేయగా వచ్చిన మిశ్రమ వెండి, బంగారము తిరిగి బ్యాగ్లో వేసి సీల్ చేసి హుండీలో భద్రపరిచినారు . విదేశీ కరెన్సీ ( 109 )నోట్స్ వచ్చినవి. ఇట్టిహుండీ లెక్కింపునకు , పర్యవేక్షణాధి కారిగా కరీంనగర్

మిగతా2లో

# స్పందించారు.. నీటివసతి కల్పించారు..

3లో



### పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి26 (జనం సాక్షి)** మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవుని పల్లి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులను, చీఫ్ సూపరింటెండెంట్ గదులను పరిశీలించారు. అనంతరం

మిగతా2లో



### జిడిజె.11వ ఇంక్లయిన్ లో రికార్డ్ బ్రేక్ బొగ్గు ఉత్పత్తి..

**గోదావరిఖని, జనం సాక్షి:** సింగరేణి ఆర్జీ. 1 ఏరియా జిడికె 11 ఇంక్లైన్ లో 65,100 టన్నుల బొగ్గు డిస్పాచ్ టార్గెట్ ఉండగా అరు రోజుల ముందుగానే .66,901.82 టన్నుల బొగ్గును డిస్పాచ్ చేశారు. ఇది 103 శాతంగా జరిగింది. ఈ సందర్భంలో గని అధికారులను, ఉద్యోగులను సింగరేణి ఉన్నతాధికారులను ఆర్జీ.1 జిఎం డి.లలిత్ కుమార్ అభినందించారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి : కలెక్టర్

చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు అధికారులతో మాట్లాడుతూ, పరీక్ష సమయానికి ముందే విద్యార్థులను నిశిత పరిశీలన చేసి కేంద్రం లోనికి పంపించాలని, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా పరిశీలించాలని తెలిపారు. కేంద్రంలో త్రాగునీరు, టాయిలెట్స్, మెడికల్ సదుపాయాలు, రవాణా వంటి వాటిని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ, డిపార్టుమెంటు అధికారిని మేరీ వర్ధనం, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న హుండీ ఆదాయం 1 కోటి



దేవాదాయ శాఖ సహాయ కమీషనర్,శ్రీమతి సుప్రియ విచ్చెసినారు. ఇట్టి హుండీ లెక్కింపు నందు ,దేవాలయ ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు, పర్యవేక్షకులు సునీల్ కుమార్, చంద్రశేఖర్,హరిహరనాత్, ఆలయ సిబ్బంది, ఏ.ఎస్.ఐ, మహిళా కానిస్టేబుల్స్, హెరీంగార్డ్స్, బ్యాంక్ సిబ్బంది ,సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారని దేవస్థానం ఈవో, శ్రీ టి. శ్రీకాంతా రావు తెలిపారు.

## రెవెన్యూ అధికారులు విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

అధికారులు సర్వే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చెరువుల ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధి నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు భూములలో ఆక్రమణలు ఎక్కడైనా జరిగితే వెంటనే రికవరీ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవనం పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ గిరి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో పేకాట స్థావరం పై దాడి

**గాంధారి, మార్చి 26 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని బాలరాజు గుడి ముందు ఉన్న వెంచర్ నందు ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్న గాంధారి, గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద సోదా చేయగా, 7910/- డబ్బులు మరియు రెండు సెల్ ఫోన్లు 52 పీక ముక్కలు స్వాధీనపరుచుకొని వారిపై కేసు నమోదు ఎస్ఐ ఆంజనేయులు, పేర్కొన్నారు.





## ఘనంగా చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం..

**రామగుండం, జనంసాక్షి:**

అంతర్గాం మండలంలోని మొర్మూర్ గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో. గత మూడు రోజులుగా బూ నీల సహిత చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మూడవరోజు బుధవారం వేద పండితులచేత ప్రత్యేక పూజల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్ పాల్గొని పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో పండితులు కమ్మల సత్యనారాయణ శర్మ. చంద్రమౌళి శర్మ. మనోజ్ కుమార్ శర్మ. నటరాజ్ శర్మ. భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శ..

**రామగుండం, జనంసాక్షి:**



రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామంలో బండి ప్రసాద్ గౌడ్, మేరుగు కుమార్ గౌడ్, అనే ఇద్దరు గ్రామస్తులు, ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఇంటి పెద్దను కోల్పోయిన రెండు కుటుంబాల సభ్యులను కలిసి పరామర్శించి, వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్గాం మండల మాజీ జడ్పిటిసి ఆముల నారాయణ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వాళ్ళ కుటుంబానికి భవిష్యత్తులో పూర్తి భరోసాను అందిస్తామని వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆముల నారాయణ మాట్లాడుతూ విషయాన్ని విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డికి తెలుపగానే వెంటనే స్పందించి, వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయంని అందించాల్సిందిగా తెలిపారని, వారికి పెద్దంపేట గ్రామ ప్రజలందరికీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానీ, భవిష్యత్తులో బాధిత కుటుంబాలకు పూర్తి భరోసాను వీహెచ్ఆర్ ఫౌండేషన్ అందిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దంపేట్ మాజీ సర్పంచ్ మేరుగు గురువయ్య, బీఆర్ఎస్ నాయకులు మధుకర్ రెడ్డి, పెద్దంపేట్, ఫౌండేషన్ సభ్యులు కోడిపుంజుల గురువేష్ తో పాటు, స్థానిక గ్రామ ప్రజలు, రామగుండం నియోజకవర్గ వివిధ డివిజన్ల వేహెచ్చర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణితం పరీక్ష

**పెద్ద కొడప్గల్ మార్చి 26 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన పదవ తరగతి గణితం పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు, 251 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్ష కేంద్రం నిర్వహణ ముఖ్య అధికారి రమణారావు తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఎట్టకేలకు ముగిసిన తైబజార్ వేలం

**నిజాంసాగర్ మార్చి 26 (జనంసాక్షి)**



గత కొన్ని రోజులుగా వాయిదా పడుతూ వస్తున్న నిజం సాగర్ తై బజార్ వేలంపాట ఎట్టకేలకు ముగిసింది ఇంతకుముందు నిర్వహించిన వేలం పాటలు ప్రభుత్వం నిర్ణయించినటువంటి ధర రాకపోవడంతో వాయిదా పడుతూ వచ్చింది. గురువారం నాడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనంలో తై బజార్ వేలంపాట నిర్వహించగా పిట్లం మండలానికి చెందిన చీలపల్లి హనుమాన్లు 200500 రూపాయలకు సొంతం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస పథకం ఒక వరం**

**కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్**



**కరీంనగర్ బ్యూరో, మార్చి 26 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, నిరుద్యోగ యువతి, యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో ఎన్నడూ కనీ విని ఎరుగని రీతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని యువతీ యువకులందరికీ మేలు కలిగే విధంగా దాదాపు 6000 కోట్ల రూపాయలు కేటాయించి రాజీవ్ యువ వికాసం రూపొందించారని ఆయన తెలియజేశారు. గత టిఆర్ఎస్ పాలనలో ఎస్సీ, ఎస్టి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారని, అదేవిధంగా అన్ని కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతను ఆదుకోవాలనే సదుద్దేశంతో ఈ పథకాన్ని రూపొందించారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే మీసేవ కేంద్రాల ద్వారా ఈ పథకానికి దరఖాస్తులు తీసుకుంటున్నారని ఏప్రిల్ 5 చివరి తేదీ అని ఆయన తెలియజేశారు. 50 వేల నుండి 4 లక్షల వరకు రుణాలు ఇస్తారని స్కీమును బట్టి 60% నుండి 90% వరకు సబ్సిడీ ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వనదేవతలను దర్శించుకున్న విఘ్నేశ్వర భక్తమండలి సభ్యులు



**శంకరపట్నం మార్చి 26 జనంసాక్షి**

కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండల కేశవపట్నం శ్రీ విఘ్నేశ్వర భక్తమండలి సంక్షేమ సంఘం సభ్యులు వనదేవతలను సందర్శించుకున్నారు. బుధవరం వన దేవతలైనా శ్రీ సమ్మక్క – సారలమ్మలను దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తమండలి ఎర్పడి 30 సం. ఐన సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలియజేసారు. అనేక సామాజిక సేవ కార్యక్రమములు నిర్వాహిస్తు ఆప్రాంత వాసుల మన్ననలను చూరగొంటున్నారు. ఈ వనదేవతల సందర్శనలో సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు మార్క శ్రీనివాస్, అధ్యక్షుడు కల్లేపల్లి క్రాంతి కుమార్, ఉపాధ్యక్షుడు మార్క మొగిలి, కార్యదర్శి గొడిశాల రవి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కార్యదర్శులు సారయ్య, తిరుపతి, ప్రధాన సలహాదారు పావురాల సదానందం, సంఘ సభ్యులు మార్క నారాయణ, వీరస్వామి తదితరులు అమ్మవార్లను దర్శించుకున్నారు .

## ఉత్సాహంగా వీడ్కోలు సమావేశం

**పిట్లం,మార్చి 27,(జనం సాక్షి)**



మండల కేంద్రంలో గల ఎస్వి డిగ్రీ కళాశాలలో బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రైస్ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రైస్ మాట్లాడుతూ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి కళాశాలకు తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు.అనంతరం విద్యార్థిని,విద్యార్థులు నృత్యాలతో అలరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు జ్ఞాపికలు అందచేశారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్‌ల ఏర్పాటుకు సంఘాల అనుమతి అవసరం లేదు

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్



**మంథని,(జనంసాక్షి) :**
నూతన ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుకు జర్నలిస్టు సంఘాల అనుమతి అవసరం లేదని తెలంగాణ డబ్ల్యూ జే ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ అన్నారు. బుధవారం ఆయన మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంథని పట్టణానికి చరిత్ర ఉందని, ఇలాంటి పట్టణంలో డివిజన్ ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకోవడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. డివిజన్ ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ నిర్వహణ, ప్రారంభ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్న సమయంలో కొన్ని అవాంఛనీయ విషయాలు చూడాల్సి వచ్చిందని అన్నారు. జర్నలిస్టులకు సంబంధించి తాము సభ్యులుగా కొనసాగుతున్న ప్రెస్ క్లబ్ ల నిర్వహణ సరైన విధంగా లేనప్పుడు కొంతమంది కలిసి ప్రెస్ క్లబ్ లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సంఘాల అనుమతి తీసుకోవాలని ఎవరైతే అనుమతులు తీసుకోవాలని అంటున్న మిత్రులు గమనిస్తే మంచిదని అన్నారు. ప్రెస్ క్లబ్ లు సంఘాలకు అతీతమని అన్నారు.ప్రెస్ క్లబ్ ఏర్పాటైన తర్వాత సభ్యుల సంక్షేమం అభివృద్ధి కొరకు,బాగోగుల కోసం పని చేస్తుంది,అందులో సమర్థవంతమైన నాయకత్వం ఉందని భావించినప్పుడు తమకు ఇష్టమైన సంఘాల్లో చేరే స్వేచ్ఛ ఉందని అన్నారు. మంథనిలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు వచ్చాయో ఆరోపణలు చేస్తున్న వారు ఆలోచించవలసిన అవసరం ఉందన్నారు. గ్రామీణ జర్నలిస్టుల పరిస్థితి అధ్వానంగా ఉందని, పత్రికా యాజమాన్యాలు వారికి వార్తలు రాయడానికి పాత్రికేయులను ఒక వాహకంగా వాడుకుంటున్నాయని అన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఒక గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న పాత్రికేయులు అదే పత్రిక మీద ఆధారపడితే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయి. ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు తమ వ్యాపారాలు చక్కబెట్టుకోవడానికి, తమ వ్యాపారాల వైపు ఎవరూ రాకుండా చూడడానికి క్లబ్బులు ఏర్పాటు చేస్తున్నారు.. సంఘాలు పెడుతున్నారని ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు తాము ఏమి చేస్తున్నామో సైతం ఆలోచించుకోవాలని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బ్యూరోలుగా పనిచేస్తూ నెలనెలా వేతనాలు పొంది వ్యాపారాలు చేసినప్పుడు ఇలాంటివి గుర్తు రావా అని ప్రశ్నించారు. గ్రామీణ విలేకరులు సొంత వ్యాపారాలు చేసుకోకూడదా? అని అన్నారు. అటు యాజమాన్యాలు జీతాలు ఇవ్వక, ఇటు వ్యాపారాలు చేయకపోతే వారి కుటుంబాలు ఎలా నడుస్తాయో ఆలోచించాలని అన్నారు. ఈ విధానం సరైంది కాదని అన్నారు. అనంతరం తాడూరి కరుణాకర్ ను మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్, సహాయ కార్యదర్శి మాదరబోయిన కిషన్, కోశాధికారి గడిపల్లి అజయ్ కుమార్, క్లబ్ సభ్యులు శాలువాలతో సత్కరించి సన్మానించారు.



## స్పందించారు..నీటివసతి కల్పించారు

**నిజాంసాగర్ మార్చి 26 (జనంసాక్షి)**
ఇటీవల 'సమస్యల వలయంలో తండాలు' అనే కథనం జనం సాక్షి పత్రికలో ప్రచరితమవగా వార్త కు స్పందించి గురువారం నాడు తాండ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో గంగాధర్ జగదాంబ ఆలయ ఆవరణలో బోరు మోటర్లు మరమ్మతులు చేసి నీటి వసతిని కల్పించారు. సుమారు 20 మంది సేవాలాల్ మహారాజ్ స్వామి దీక్షలు ధరించి ఆలయంలో ఉంటున్నారు గత కొన్ని నెలలుగా బోరు మోటారు చెడిపోవడంతో నీటి సమస్యలు ఎదుర్కొంటున్నట్టు వారు జనం సాక్షి పత్రిక ద్వారా తెలిపారు. తమ సమస్యలు పరిష్కారం లభించడంతో తండావాసులు, స్వాములు ఆనందం వ్యక్తం చేశారు.

## చిగురుమామిడిలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమం




**చిగురుమామిడి, మార్చి 26(జనంసాక్షి)**
మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించాలనే మూడు సూత్రాలతో దేశవ్యాప్తంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం చేయాలని, రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ, మండల మహిళా అధ్యక్షురాలు పోలు సప్న, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బోడిగే పరశురాములు, ఎండీ కుతుబుద్దీన్, ఓరుగంటి భారతీదేవి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే పరశురాములు, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోడు భూముల రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26 (జనంసాక్షి)**
తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతిరాం నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం గిరిజన సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పోడు రైతుల ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతిరాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పోడు రైతులకు 14,000 ఎకరాలు 9 వేలమంది రైతులకు పోడుపట్టాలిచ్చారని కానీ వారికి బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదని వ్యవసాయం చేసుకోవడానికి రుణాలు అడిగితే ఇవ్వమని చెప్పారని,, జిల్లా కలెక్టర్ స్పందించి పోడు రైతులకు అందరికీ క్రాప్ లోన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణాలు ఇవ్వకపోతే జిల్లావ్యాప్తంగా పోడు రైతుల ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ హాజరై మాట్లాడుతూ పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసామని, ఈ పట్టాలను నిలబెట్టుకోవడానికి గిరిజనులు రైతులు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని ఈ పోరాటాలకు సిపిఎం పార్టీ ఎల్లప్పుడు సంపూర్ణ మద్దతు ఉంటుందని, తెలియజేశారు. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పోడు రైతులు ఎక్కువ సంఖ్యలో గిరిజనులు ఉన్నారని, అలాంటి గిరిజనులు వ్యవసాయం చేసుకోవడానికి వ్యవసాయ అధికారులు బ్యాంకులు సహకారం లేదని వారికి సబ్సిడీలో విత్తనాలు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింబ్యా నాయక్, వినోద్, బౌసింగ్ బలరాం, వసంతరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంలోనే మేటి కామారెడ్డి రక్తదాతల సేవాసమితి

### అత్యవసరంగా రక్తదానం చేసిన రాజశేఖర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26 (జనంసాక్షి):** అత్యవసరంగా కామారెడ్డి లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ప్రమీల అనే పేషెంట్ కు బి పాజిటివ్ గ్రూప్ గల రక్తం ఆపరేషన్ నిమిత్తం మై అత్యవసరం ఉండగా ఒక్క ఫోన్ కాల్ తో రక్తదానానికి ముందుకు వచ్చిన కామారెడ్డి పట్టణానికి చెందిన రాజశేఖర్ వచ్చి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా అత్యవసరంగా రక్తదానం చేసిన రక్తదాతను కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పేషంట్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల సమస్య కోసం ఎంత దూరమైనా వెళ్తాం..



**హుజురాబాద్, మార్చి26 (జనంసాక్షి):**
హుజురాబాద్ జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇళ్ల సమస్య పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్తామని హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ లు అన్నారు. బుధవారం హుజురాబాద్ లోని సాయి రూప గార్డెన్లో ఏర్పాటుచేసిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు పొందామని, వాటిలో నిర్మాణం కూడా పూర్తి చేసామన్నారు. కాంగ్రెస్ నాయకుడు కావాలని కక్షపూరితంగా నివేషన స్థలాలపై కేసు వేశారని అన్నారు. నివేషన స్థలాల కోసం పలుమార్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నామని, చివరిగా ముఖ్యమంత్రిని కలిసి తమ ఆవేదన తెలియజేస్తామన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీవేషన స్థలాలపై ఉన్న సమస్యలను పరిష్కరించే వరకు పోరాడుతామన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తో మరో మారు సంప్రదింపులు చేస్తామని, సానుకూలంగా స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీని కళారవళి అసోషియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, కే సి రెడ్డి నరసింహారెడ్డి, మక్సుద్, భరణి కుమార్, పిల్లల సతీష్, వేల్పుల సునీల్, ముషకే శ్రీనివాస్, కేదాసి శ్రీధర్, కుమార్, పబ్బ తిరుపతి,మహేష్, సత్యరాజ్, పోతరాజు సంపత్, కుడికా ల సాయి, కే శ బోయిన స్వామి,సమ్మెట సతీష్, బొడ్డు శ్రీనివాస్, తాటిపాముల దేవేందర్, అజీమ్,బాబు, రాజు,కళా రవళి అసోసియేషన్ నాయకులు విష్ణుదాస్ గోపాలరావు, వంగల హనుమంత్, పుల్లూరి ప్రభాకర్ రావు, కన్నన్ దూరే రాజు, తదితరులు పాల్గొన్నారు.



# వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకే జై బాపు జై భీం జై సంవిధాన్

## బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దోండి రమణ

**ఆర్మూర్, మార్చి 26 (జనంసాక్షి):**
వాస్తవాలను ప్రజలకు తెలియ చెప్పేందుకే జై బాపు,జై భీం,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం చేపట్టామని బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ అన్నారు.అధిష్టానం నిర్ణయించిన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా దోండి రమణ మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు,స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆర్మూర్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దోండి రమణ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కార్యకర్తలు



నాయకులు శ్రేయోభిలాషులు అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఏక్ భారత్‌ను శ్రేష్ట్ భారత్‌గా మార్చడానికి బాధ్యతాయుతమైన పౌరుడిగా ఉండండి

**నాగిరెడ్డిపేట్,మార్చి 26 (జనంసాక్షి)**
మండలంలోని గోపాలపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్,సంస్థ విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని,భారతదేశాన్ని ఏక భారత్ శ్రేష్ట్ భారత్‌గా మార్చడానికి,కులం,మతం, ప్రాంతం మరియు మతాన్ని పక్కన పెట్టి భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడానికి మరియు భారతదేశం ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా ఉండటానికి సహాయపడాలని విద్యార్థులకు ఉద్బోధించారు. వివిధ మతాలు, కులాలు మరియు ప్రాంతాలతో కూడిన దేశంగా భారతదేశం,భిన్నత్వంలో ఏకత్వం అనే ఇతివృత్తంతో బలమైన దేశంగా మిగిలి పోయింది. భారతదేశ ఉక్కు మనిషి,భారతదేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలో నిర్వహించారు.తెలంగాణలోని పాఠశాలలను హర్యానా రాష్ట్ర పాఠశాలలతో జత చేశారు.హర్యానా రాష్ట్ర భాష, సంస్కృతి మరియు



సంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకుంటారు. ఇది మన విద్యార్థుల విద్యార్థులు ఇతర రాష్ట్రాలను తెలుసుకోవడానికి సహాయపడుతుంది.తద్వారా ఐక్యతకు దారితీస్తుంది.గోపాల్‌పేటలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు హర్యానా, గుజరాత్,మహారాష్ట్ర, తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.విద్యార్థులు వివిధ డ్రాయింగ్‌లను తయారు చేసి వ్యాసరచన,ప్రసంగ పోటీలలో పాల్గొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హర్యానాకు చెందిన వివిధ రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు లభించాయి. పాఠశాలకు చెందిన జ్యోతి మరియు రాజేందర్ కుమార్ హిందీ ఉపాధ్యాయులు కార్యక్రమాలను సమన్వయం చేశారు.సంస్థలోని అన్ని ఉపాధ్యాయులు,సిబ్బంది మరియు విద్యార్థులు ఈ సంస్థలో పాల్గొన్నారని ప్రిన్సిపల్ రాంప్రసాద్ తెలిపారు.

# పోక్సో కేసులో ఒకరిని అరెస్ట్

**గాంధారి, మార్చి 26 (జనంసాక్షి)**
మండలంలోని ఒక గ్రామంలో మైనర్ అమ్మాయిని ప్రేమిస్తున్నానని చెప్పి, ఆమెతో ఇష్టం లేకుండా బలవంతంగా, శారీరకంగా కలవడమే కాక ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించడంతో బాలిక ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఆంజన్టేయులు, కేసు నమోదు చేసి బుధవారం ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసరావు, నేరస్తుడైన కన్నబోయిన వేణు ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కి పంపనైనది.

# రాజన్న హుండీ లెక్కింపు

**వేములవాడ, మార్చి (జనంసాక్షి):**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి 20 రోజుల హుండీలను బుధవారం ఆలయ ఓపెన్ స్లాబ్ లో లెక్కించారు. స్వామివారికి 20 రోజులగా భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా ఒక కోటి 95 లక్షల 75 వేల 168 రూపాయల నగదు సమకూరినట్లు తెలిపారు. బంగారం 287 గ్రాములు, వెండి 18 కిలోల 500 గ్రాములు భక్తులు కానుకలుగా సమర్పించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.



# డి.ఎస్.పిని సన్మానించిన మాజీ జెడ్పిటిసి

**నాగిరెడ్డిపేట్ మార్చి 26 (జనం సాక్షి)**
ఎల్లారెడ్డి డిఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టినటువంటి శ్రీనివాసరావును నాగిరెడ్డిపేట్ మండలం మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట్ మండలాల ఎంఈఓగా బాధ్యతలు నిర్వహించినటువంటి వెంకటేశం పదవి విరమణ కార్యక్రమం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో నిర్వహించడంతో అట్టి కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎంఈఓ వెంకటేశం అందించిన సేవలు మరువలేనివని కష్టకాలంలో కూడా ఎంతో కష్టపడి ఎల్లారెడ్డి,నాగిరెడ్డిపేట్ మండలాలను విధి నిర్వహణలో సక్రమంగా నడిపించారని తెలిపారు.ఎంఈఓ వెంకటేశం రెండు మండలాల ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధిదేంగా పని చేశారని,ఎక్కడ విద్యార్థులు నష్టపోకుండా ఉపాధ్యాయులు లేని పాఠశాలలను కూడా ఉపాధ్యాయులను ఏర్పాటు చేస్తూ విద్యాసంస్థను సక్రమంగా నడిపించారని జెడ్పిటిసి మనోహర్ రెడ్డి అన్నారు.ఎంఈఓ వెంకటేశం పదవి విరమణ పొంది ఆయురారోగ్యాలతో ఎక్కడ ఉన్న బాగుండాలని కోరారు.అంతేకాకుండా నాగిరెడ్డిపేట్ మండలము ఆయా గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని ఎంఈఓ వెంకటేశను ఘనంగా సన్మానించారు.జెడ్పిటిసి వెంట హనుమంత్ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి ఉన్నారు.








# బాల్య వివాహాల బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కల్పించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26 (జనంసాక్షి)**
బాల్య వివాహాల బాల కార్మికుల నిర్మూలన పై అవగాహన కల్పించాలని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ అన్నారు.సాధన స్వచ్ఛంద సంస్థ సమీక్షా సమావేశం లో ముఖ్యఅతిథిగా తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.మాట్లాడుతూ,బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలన, బాల బాలికల అక్రమ రవాణా,బాల బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలన వంటి వాటిపైన గత రెండు సంవత్సరాల కాలం నాటి ఎదుర్కొంటున్న సమస్యల పైన చెప్పడం అలాగే చట్టాల పైన అవగాహనా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కలిగి ఉండాలని, బాల్యవివాహాలు లేని గ్రామంగా మండలం గా తీర్చిదిద్దుటకు వ్యవస్థతో కలిసి పని చేయాలని తెలిపారు. మాజీ చైర్ పర్సన్ ఇందు ప్రియ సాధన సంస్థ ఎటువంటి సమస్య ఉన్న సహకరించడానికి మేము ముందుంటామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో, సాధన సీఈఓ. మురళీమోహన్, డిసిపిఓ స్రవంతి, కోఆర్డినేటర్ వెంకటేష్, రాజేందర్, నరసింహ, మధుసూదన్, గిరిజ, షీ టీం సౌజన్య, జిల్లాల కమిటీ కోఆర్డినేటర్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇన్నోవేషన్ ఇన్స్టిట్యూట్ గా ఆర్కే డిగ్రీ అండ్ పిజి కాలేజ్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26 (జనం సాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ప్రెన్యూరిషిప్ అంశాలతో "ఇంటింటా ఇన్నోవేటర్" ధ్యేయంగా ఏర్పడిన టిజిఐసి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్, ప్రతి జిల్లాకు ఒక హోస్ట్ ఇన్స్టిట్యూట్ ని ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో భాగంగా కామారెడ్డి లోని ప్రముఖ ఆర్కే డిగ్రీ అండ్ పిజి కాలేజ్ ను హోస్ట్ ఇన్స్టిట్యూట్ గా గుర్తించారు. ఈ సందర్భంగా నేడు హైదరాబాద్ టీ హబ్ లో ఏర్పాటు చేసిన ప్రోగ్రాంలో టీజీఐసి సీఈవో మిరాజ్ ఆర్కే గ్రూప్ సీఈవో డా. యం. జైపాల్ రెడ్డి కి అందించడం జరిగింది. కామారెడ్డి ప్రాంతంలోని ఇన్నోవేటర్స్ మరియు ఎంటర్ ప్రిన్యూర్స్ కి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో గవర్నమెంట్ తరఫున ఏర్పడిన టీజీఐసి, కామారెడ్డి ఆర్కే కాలేజ్ ని ఇన్నోవేషన్ సెంటర్గా ఏర్పాటు చేసినందుకు సిఈఓ జైపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేసి, హర్షం వ్యక్తం చేసారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని క్రియేటివ్ గా ఆలోచన ఉన్నవాళ్లు ఆర్కే కళాశాలలో సంప్రదించాలని వాళ్ల వివరాలు టిజిఐసికి అందిస్తుందని, అందుకు ఆర్కే కాలేజ్ కి రావాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నేడు ఎంఓయూ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్కే సీఈవో డాక్టర్ యం.జైపాల్ రెడ్డి, చైర్మన్ భాస్కరరావు, డీన్ నవీన్ కుమార్, కో ఆర్డినేటర్ దత్తాత్రి, ప్రిన్సిపల్ గోవర్ధన్ రెడ్డి, టీపిఓ బాలు మహేంద్ర పాల్గొన్నారు.



# తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తో కలయిక

**ఆర్మూర్, మార్చి 26 ( జనం సాక్షి):**
తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి వ్యక్తి గత అనుచరుడు జోర్ పూర్ రాము మర్యాదపూర్వకంగా కలిశారు. గజ్వేల్ లోని ఎర్రవెల్లి లో గల కేసీఆర్ నివాసంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి కెసిఆర్ ను ఘనంగా సన్మానించారు.బంధం రవితేజ,రోహిత్ గౌడ్ పలువురు ఉన్నారు.

## సీసీ రోడ్లు నాణ్యతతో నిర్మించాలి



**నిజంసాగర్ మార్చి 26 (జనంసాక్షి)**
నిజం సాగర్ ఉమ్మడి మండలాల్లో నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్డు పనులు నాణ్యతతో నిర్మించాలని ఎంపీడీవో గంగాధర్ అన్నారు. గురువారం నాడు మండలంలోని పంజపల్లి, అచ్చంపేట గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నాణ్యమైన కంకర, ఇసుక, సిమెంటుని ఉపయోగించి సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, డిప్యూటీ ఈ ఈ ప్రభాకర్, ఏఈ సాయి దీప్,రాము రాథోడ్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో ముగిసిన రెండు రోజుల ఆప్టిట్యూడ్ రీజనింగ్ శిక్షణ

**గంభీరావుపేట మార్చి 26 (జనంసాక్షి):**
కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ,టాస్క్ ఓ అండ్ కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్, ఆధ్వర్యంలోప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన, డీగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు రెండు రోజులపాటు జరిగిన ముగింపు శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ , పోటీ పరీక్షలకు మరియు ఉద్యోగ పరీక్షలకు ఇటువంటి శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో ఆలోచన శక్తి, నైపుణ్యాలు పెంపొందుతాయని మరియు విద్యార్థులలో నైపుణ్యం, కచ్చితత్వం, వేగం పెరుగునని పేర్కొన్నారు..రిసోర్స్ పర్సన్స్ నిశాంత్ కుమార్ విద్యార్థులకు ఆప్టిట్యూడ్ రీజనింగ్ పైన షార్ట్ కట్ మెథడ్స్, ప్రాబ్లమ్ సొలవింగ్ వంటి వాటి పైన శిక్షణ ఇచ్చారు.టాస్క్ మరియు కెరీట్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ , విద్యార్థులు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఆంజనేయులు, ధర్మపురి,డాక్టర్ అడివిష్ణు, వాణి, డాక్టర్ బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, శ్రీనివాస్ మహేష్, శైలజ, జగన్నతం, మహేష్ లు పాల్గొన్నారు

## నవోదయ లో సీటు సాధించిన సాయి ప్రగతి ఆణిముత్యం విక్రమాదిత్య



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ - సెంటనరీ కాలని ఆద్వర్యంలో నడపబడుతున్న సాయి ప్రగతి విద్యానికేతన్ విద్యను అభ్యసిస్తున్న ఈర్ల విక్రమాదిత్య జాతీయ స్థాయి జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో అర్హత సాధించారు. కాగా బుధవారం పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల. శ్రీనివాస్ చిన్నారిని శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి హార్దిక శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పనిముట్లకు దరఖాస్తులు చేసుకోండి

### సాలూర ఏవో శ్వేత



**బోధన్, మార్చి 26 (జనంసాక్షి) :**
ప్రభుత్వం సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలని సాలూర మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్వేత బుధవారం కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బ్యాటరీ మానువల్ స్ప్రేయర్ ఎస్సీ - 1, ఎస్టీ - 1, ఒసీ - 2 మొత్తం నాలుగు యూనిట్లు, బ్యాటరీ పవర్ స్ప్రేయర్ ఎస్సీ - 1, ఎస్టీ - 1, ఒసీ - 2 మొత్తం నాలుగు యూనిట్లు, రోటవేటర్ కోసం ఎస్సీ - 1, ఎస్టీ - 1, ఒసీ - 1 మొత్తం మూడు యూనిట్లు, సీడ్ కమ్ ఫర్టి డ్రిల్ కేవలం ఓసీలకు ఒక్క యూనిట్ మాత్రమే, డిస్క్ హ్యారో, కేజ్ వీల్, కల్టివేటర్, ఎంబీ ప్లగ్, ఎస్సీ - 1, ఎస్టీ - 1, ఒసీ - 1 మొత్తం మూడు యూనిట్లు, బ్రష్ కట్టర్ ఓసీలకు ఒక యూనిట్ మాత్రమే ఉందని ఆమె వివరించారు. ఎస్సీ, ఎస్టీ మహిళ రైతులకు 50 శాతం, ఇతర మహిళలకు 40 శాతం పనిముట్లపై ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని ఈనెల 29వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని శ్వేత కోరారు.

## బండి సంజయ్ పై ఆరోపణలు చేస్తే ఊరుకోం



**ముస్తాబాద్ మార్చి 26 (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండల బిజెపి అధ్యక్షులు మెరుగు అంజగౌడు మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి చేస్తున్నటువంటి అభివృద్ధిని చూచి ఓర్వలేక ఎంపీ బండి సంజయ్ పై లేనిపోని ఆరోపణ చేస్తూన్న కేటీఆర్ సేన నాయకులు పద్ధతి మార్చుకోకపోతే సరైన సమయానికి సరైన మీకు గుర్తించే విధంగా బిజెపి నాయకులు వాతలు పెట్టే టైము దగ్గరలోనే ఉంది, మీరు చేసిన మోసాలు కేటీఆర్ కూడా తెలుసు మండలంలో కేంద్ర ప్రభుత్వ నిధులు సమకూర్చి సిసి రోడ్లు గాని డ్రైనేజీ గాని ఎంతో అభివృద్ధి కొనసాగుతుంది అభివృద్ధికి సహకరించండి మరింత అభివృద్ధి బండి సంజయ్ తో ఏర్పాటు చేసుకుందామని బిజెపి మండల అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శి సౌల క్రాంతి, బాధ నరేష్ చికెన్ శ్రీనివాసరావు మెంగన్ మహేందర్ గూడవని తిరుపతి పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో బుధవారం ఉమా శంకర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష లు డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 100 మంది పైగా ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోగా, వీరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన గోదావరిఖనికి చెందిన ఉమా శంకర్ కంటి హాస్పిటల్ డాక్టర్ బృందానికి పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలియపరిచారు.



# ఆర్కే డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమం






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26 (జనం సాక్షి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్కె డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంప్ కామారెడ్డి మండలం తిమ్మక్ పల్లి, లింగాయపల్లి గ్రామాలలో బుధవారం ప్రత్యేక శిబిరాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కే రవీందర్ రెడ్డి పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజం పైన బాధ్యతగా వ్యవహరించి కుటుంబ విలువలను, ఆచార సాంప్రదాయాలను యువత గౌరవించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్%ం% సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్కే కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంపులను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని మరియు గ్రామాలలోని ప్రజలని చైతన్యవంతులుగా తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని సూచించారు. ఈ క్యాంపులో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్స్ సైదయ్య, నవీన్ కుమార్,గోవర్ధన్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్స్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్స్ లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం కాదు.. అలాట్ మెంట్ ఇవ్వండి..

## జైతాపూర్ మహాజన సభలో రైతుల డిమాండ్



**ఎడపల్లి, మార్చి 26 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జైతాపూర్ సహకార సంఘ మహాజన సమావేశం బుధవారం చైర్మన్ కరటూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం కాదని అందుకు సంబంధించి అలాట్ మెంటును అందించడం ద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇప్పటికే జైతాపూర్ సహకార సంఘం పరిధిలో సుమారు 10 లారీల వరకు ఆరబెట్టిన ధాన్యం రెడీగా ఉందని అలాట్ మెంటు అందించడం ద్వారా ఆరబెట్టిన ధాన్యం ఖాళీ అవుతుందన్నారు. తద్వారా ప్రస్తుతం అధికంగా వరి కోత కోస్తున్న రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే ఎమ్మెల్సీ ఫారంలో గోదామును నిర్మించాలని, వరికి బోనస్ అందించాలని రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ కరటూరి సత్యనారాయణ మాట్లాడుతూ, సహకార సంఘం పరిధిలోని గ్రామాల రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. అయితే రైతులు తమ ధాన్యాన్ని కోత కోసిన వెంటనే సహకార సిబ్బందికి తెలియజేసి సీరియల్ నంబరును అందించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే తమ బస్తాలకు సంబంధించి రైతు వివరాలను సైతం వెంటనే అందించాలని తద్వారా లారీలు నిలిచిపోకుండా ఉంటాయన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కరటూరి సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి సుభాష్ మాజీ సర్పంచులు బాబ్జి, మాజీ ఎంపిటిసి సూరిబాబు, రైతులు పాల్గొన్నారు.

# జానకంపేట్ లో డీసీసీబీ బ్యాంకును ఏర్పాటు చేయాలి

## మహాజనసభలో రైతుల ఏకగ్రీవ తీర్మానం





**ఎడపల్లి, మార్చి 26 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోని జానకంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ సంఘం చైర్మన్ విధ్య నరేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాజన సభలో 01.04.2024 నుండి 01.09.2024 వరకు జరిగిన జమ-ఖర్చుల వ్యాపారపు ఖాతాను మరియు సంఘ నిర్వహణ ఖర్చులను 2023-2024 ఆడిటర్ నివేదికను సహకార సంఘం కార్యదర్శి ఆర్.గంగారెడ్డి చదివి వినిపించారు. అనంతరం దీనిపై చర్చ జరిగింది పలు సలహాలు సూచనలతో మహాజన సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ మహాజన సభలో బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన జానకంపేట్ గ్రామ నాయకుడు చేపూరి కిషోర్ ను ఈ సందర్భంగా పాలకవర్గం శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. అనంతరం సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ గారు మాట్లాడుతూ, ఈ రబీ సీజన్ లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే వడ్లు అమ్మాలని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. సొసైటీ కొనుగోలు కేంద్రాలలో అమ్మి లాభం పొందాలని తద్వారా సొసైటీకి సహకరించాలని సంఘ సభ్యులను, రైతులను కోరారు. రైతులు సొసైటీకి ఇప్పటివరకు పూర్తి సహాయ సహకారాలు అందించారని భవిష్యత్తులో కూడా ఇలాగే అందించాలని కోరారు. ఈ మహాజన సభలో రెండు లక్షల లోపు అప్పు కలిగిన రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. సొసైటీ స్వస్థలం ఉన్నందున ఎరువుల గోదాం నిర్మించుకొనుటకు తగిన నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరుతూ తీర్మానించారు. సొసైటీకి ఖర్చుల నిమిత్తం ధర్మకాంటను నిర్మించుటకు ప్రభుత్వం స్థలాన్ని వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరుతూ తీర్మానించారు. జానకంపేట గ్రామంలో డీసీసీబీ బ్యాంకు బ్రాంచ్ ను వెంటనే మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను కోరుతూ మహాజన సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మహాజనసభలో డైరెక్టర్లు ఓర్సు సాయిలు, గద్ద సాయిలు, బిల్ల సాయిలు, ఎ.చిన్న లక్ష్మి, సంఘ సభ్యులు, రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సహకార సంఘం కార్యదర్శి ఆర్ గంగారెడ్డి, సంఘ సిబ్బంది ప్రవీణ్, నరసయ్య లు పాల్గొన్నారు.

## ఆదివరాహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 5,15,694



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయం భూ క్షేత్రమైన ఆదివరాహస్వామి హుండీ ఆదాయం బుధవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గత ఏడాది అక్టోబర్ మాసంలో హుండీ ఆదాయం లెక్కించగా ఆరు నెలల అనంతరం హుండీ ఆదాయం లెక్కింపు చేశారు. ఈ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం పెద్దపల్లి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కొసన కాంతారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివరాహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 5,15,694 వచ్చినట్లు వెల్లడించారు. ఈ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది, సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీని మరింత బలోపేతం చేస్తా..!

### పెద్దపల్లి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం చేస్తానని పెద్దపల్లి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము అన్నారు. తనపై నమ్మకంతో పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్ష పదవి అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలమైన చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. తాను ఇప్పటివరకు ఉమ్మడి కమాన్ పూర్ మండలంలో మండల ప్రధాన కార్యదర్శిగా, మండల అధ్యక్షునిగా, మంథని వర్గ సభ్యత్వ ఇన్చార్జిగా ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంథని నియోజక వర్గ ఇన్చార్జిగా పనిచేయడం జరిగింది అన్నారు. తనపై నమ్మకంతో అధిష్టానం అప్పగించినందుకు పెదవి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డికి, మాజీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డికి, మంథని నియోజక వర్గ, కమాన్ పూర్ బిజెపి సీనియర్ నాయకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యడ సతీష్, మట్ట శంకర్, జంగేపల్లి అజయ్, మల్లారపు అరుణ్, బర్ల సదయ్య, పిల్లి చంద్రయ్య, కొమ్ము శ్రీనివాస్, జంగేపల్లి శ్రీనివాస్, జంగేపల్లి సారయ్య, పెల్లి చంద్రయ్య, ఆసం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## అడ్వాంట సీడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కుర్చీలు, టేబుల్లు పంపిణీ

**జమ్మికుంట, మార్చి 26 ( జనం సాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం ప్రాథమికోన్నత పాఠశాల కు అడ్వాంట సీడ్ ఆర్గనైజర్ ఎల్లంకి తిరుపతిరావు ఆధ్వర్యంలో బీరువా, 5 కుర్చీలు, 2 టేబుల్ల లతో పాటు విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి మాట్లాడుతూ అడ్వాంట సీడు సంస్థ వారు రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలన్నారు. అదే విధంగా సీడ్ కంపెనీ ఆర్గనైజర్ బొడిగె నాగరాజు మాట్లాడుతూ ధర్మారం గ్రామ రైతులు అడ్వాంటా సీడ్ ద్వారా అధిక దిగుబడి పొంది ఎక్కువ లాభాలు పొందుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీఎం అంజిబాబు, సూపర్వైజర్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పోలు వెంకటేష్, మాజీ ప్రజాప్రతినిధులు బొంగోని వీరన్న, మారపెల్లి బిక్షపతి, సుధాకర్ రెడ్డి, చేనేత సంఘం చైర్మన్ పెండెం సర్వేషం, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహశీల్దార్

**ఎడపల్లి, మార్చి 26 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జైతాపూర్ సహకార సంఘం పరిధిలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ ధన్వాల్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ గ్రేడ్ రకంకు 2320, కామన్ గ్రేడ్ కు 2300 ప్రభుత్వం చెల్లిస్తుందని దీనితోపాటు బోనస్ సైతం అందించడం జరుగుతుందని అందువల్ల రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకే తరలించాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా జైతాపూర్ సహకార సంఘం పరిధిలో ఇప్పటికే ధాన్యం ఆరబెట్టినట్లు అందుకు సంబంధించి పది లారీల వరకు ఉందని చెప్పడం జరిగిందని ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తారని తహశీల్దార్ దన్వాల్ నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సహకార సంఘం కార్యదర్శి సుభాష్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## శివాలయ భూముల లీజు వేలం రూ 54 వేలు



**బోధన్, మార్చి 26 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం ఏకచక్ర శివమందిరం సాగు భూములు కౌలు వేలంను బుధవారం నిర్వహించగా ఉద్మీర్ గల్లికి చెందిన దశరథర్ 54 వేల రూపాయలకు వేలం దక్కించుకున్నారు. ఈ లీజు వేలం పాటలో 7 గురు పాట దారులు పాల్గొనగా ఎండోమెంట్ అధికారులు రెండు సంవత్సరాలకు లీజు వేలం వేశారు. సంవత్సరంకు 27 వేల చొప్పున రెండు సంవత్సరాలకు గాను 54 వేల రూపాయలకు ఉద్మీర్ గల్లికి చెందిన దశరథర్ వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ కమల, ఈవో రాములు, అభివృద్ధి కమిటి సభ్యులు హరికాంత్ చారి, భూమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆర్ జీ.వన్ సోషల్ మీడియా ఇన్చార్జిగా తిరుపతి..



**గోదావరిఖని, జనంసాక్షి:**
గుర్తింపు సంఘం ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీవన్ సోషల్ మీడియా ఇంచార్జీ గా ఓసిపి 5 ఏఐటియుసి అసిస్టెంట్ సెక్రటరీ చంద తిరుపతి ని నియమించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ఒక సంయుక్త ప్రకటన లో పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యవర్గ సమావేశంలో నిర్ణయం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో కేంద్ర కమిటీ అద్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య లు ముఖ్య అతిథులుగా హాజరైనట్టు వారు తెలిపారు. ఇట్టి సమావేశంలో ఏరియాలోని మైన్స్, డిపార్ట్మెంట్స్ కార్మికుల యొక్క సమస్యలు , అలాగే కాలనీల్లో మౌలిక వసతులు, సౌకర్యాల గురించి చర్చించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అలాగే సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు రూపొందించడం జరిగిందని వారు తెలిపారు. వీటన్నింటినీ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా వివరించడానికి, ప్రచారం గావించడానికి చందా తిరుపతి ని సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమించడమైనదని వారు పేర్కొన్నారు. చందా తిరుపతి ఆర్జీ వన్ ఓసిపి 5 లో ఈ.పి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ, ఏఐటియుసి ప్రాజెక్టు కమిటీకి అసిస్టెంట్ సెక్రటరీగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు.

## పోతుగల్ లో చలివేంద్రం ప్రారంభించినా కార్యదర్శి




**ముస్తాబాద్ మార్చి 26( జనం సాక్షి):**
ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మమ్మద్ అపెర్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి బి బీరయ్య మాట్లాడుతూ. వేసవికాలంలో గ్రామ ప్రజల దహనం తీర్చడానికి చల్లటి మంచినీళ్లు గ్రామపంచాయతీలో సేద్యం తీసుకోవచ్చని ఒక సంకల్పంతో ఈ కార్యక్రమాలు ప్రతి గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా ముస్కు ల భాస్కర్ రెడ్డి..



**గోదావరిఖని, జనంసాక్షి:**
బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా గోదావరిఖని కళ్యాణ్ నగర్ కు చెందిన ముసుకుల భాస్కర్ రెడ్డి నియమకమయ్యారు. భాస్కర్ రెడ్డి 1981లొ 6వ తరగతి లో ఉండగా ఆర్ ఎస్ ఎస్ శాఖలో చేరాడు. తరువాత విద్యార్థిగా, ఉద్యోగిగా వుంటూ ఆర్ ఎస్ ఎస్ శాఖ శిక్షక్గా , ముఖ్య శిక్షక్, గోదావరిఖని నగర శారీరక ప్రముక్ గా ,నగర సహా కార్యావాహగా, మహా నగర కార్యావాహాగా ఎదిగి 24 సంవత్సరాలు కంటిన్యూగా సంఘ పని చేస్తూ అంచలంచెలుగా ఎదిగాడు. సంఘ్ లో పని చేస్తూనే 1981 నుండి ఇప్పటివరకు విద్యార్థి సంగం ఏబీవిపీ శిశు మందిర్ ((విద్యా పీఠం ), బీఎం ఎస్ విశ్వహిందూ పరిషత్ , బీజేపీ నిర్మాణంలో తనవంతు కృషి చేశాడు. ఈ క్రమంలో ఎంతో మంది కార్యకర్తలను సంస్థ కొరకు తయారు చేశాడు. అలాగే దళిత మోర్చ జిల్లా అధ్యక్షులుగా మచ్చ విశ్వాస్ నియామకం అయ్యారు. నియమకపు ఉత్తర్వులను జిల్లా అధ్యక్షులు కర్రు సంజీవ రెడ్డి జారి చేశారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు.. ప్రాతినిధ్య సంఘాలు విఫలం..

- కమిటీలతో కాలయాపన చేయొద్దు..

- రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి..




గోదావరిఖని, జనం సాక్షి:
స్థానిక శ్రామిక భవన్ లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి గారు మాట్లాడుతూ, సింగరేణిలో సుదీర్ఘకాలం తర్వాత గుర్తింపు ప్రాతినిధ్యా సంఘాలతోటి స్ట్రక్చర్ సమావేశాలు జరిగినప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, మరికొన్ని సమస్యలు పరిష్కారం కోసం కమిటీలు వేస్తామని చెప్పి కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా సింగరేణి యజమాన్యం ఎప్పటినుండో పెండింగ్లో ఉన్న మారుపేరుల విజిలెన్స్ పెండింగ్ కేసులు, తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు 11వ మహాసభలు ఝార?ండ్ రాష్ట్రంలో ని రాంచిలో 2025 మార్చి 28 నుండి 30 వరకు జరుగుతున్నాయని, ఈ మహాసభల్లో పాల్గొనేందుకు సింగరేణి నుండి 30 మంది డెలిగేశన్ గా వెళు_న్నామని, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభల్లో పూర్తిస్థాయిలో చర్చిస్తామని అన్నారు, సొంతింటి పథకం అమలు, అలవెలుసులపై ఐటి మాఫీ, పెన్షన్, డెసిగ్నేషన్లో మార్పు, బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఈ మూడు రోజుల్లో జరుగుతున్న మహాసభలలో పూర్తిస్థాయిలో చర్చించి రానున్న మూడు సంవత్సరాలకు పోరాటాలు రూపుదిద్దుకొని కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, ఆర్జీవన్ అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, ఆర్జీవన్ ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్, మంగళ శివరాంరెడ్డి, పాల్గొన్నారు. ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు 11వ మహాసభలు 2025 మార్చి 28 నుంచి 30వ తేదీ వరకు జార?ండ్ రాష్ట్రంలోని రాంచిలో జరుగు తున్నాయి, ఆల్ ఇండియా మహాసభల్లో సింగరేణి కార్మికుల సమస్యలపై చర్చించేందుకు సింగరేణి నుండి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహ గారితో పాటు, బ్రాంచీల నుండి 30 మంది డెలిగేషన్ రామగుండం రైల్వే స్టేషన్ నుండి బుధవారం బయలుదేరారు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**రామగుండం, జనం సాక్షి:**
అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన మేరుగు కుమార్ గౌడ్. బండి ప్రసాద్ గౌడ్ లు వారం రోజుల క్రితం వేరు వేరుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయాన్ని మాజీ జడ్పీటీసీ అముల నారాయణ వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ఐ. బీ ఆర్ ఎస్ నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా. స్పందించిన అయన బాధితుల దశదిన కర్మ సందర్భంగా బుధవారం ఒక్కక్క కుటుంబానికి పది వేయిల రూపాయల ఆర్థిక సహాయం చేయగా. మాజీ జడ్పీటీసీ అముల నారాయణ చేతుల మీదుగా పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో మెరుపు గురువయ్య. కొలిపాక మధుకర్ రెడ్డి. కోడిపుంజుల గురువేష్ తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి విద్యార్థికి నవోదయలో సీటు



**రుద్రంగి మార్చి 26 ( జనంసాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థి దారిశెట్టి అకిరా నందన్ తండ్రి బాలకిషన్ కు మంగళవారం ప్రకటించిన జవహర్ నవోదయ విద్యాలయ 6 వ తరగతి ప్రవేశ ఫలితాల ప్రకారం 5వ తరగతి విద్యార్థి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ లు విద్యార్థి ని అభినందించారు.

## బిజెపిలో చేరికలు..

**గంభీరావుపేట మార్చి 26 (జనం సాక్షి):**
బుధవారం రోజు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు, రెడ్డబోయిన గోపి మరియు మండల అధ్యక్షుడు గంట అశోక్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా, మూర్చ అధ్యక్షురాలు, అల్లం అన్నపూర్ణ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలానికి చెందిన ఎక్కాల దేవి యాదవ్ భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది వీరితోపాటు మహిళలు కూడా పెద్ద ఎత్తున పార్టీలు లో చేరారు.





## యూనివర్సిటీ రిటైర్డ్ ఆఫీసర్ తాండ్ర విట్టల్ 82 పుట్టినరోజు వేడుకలు

**ముస్తాబాద్ మార్చి 26( జనంసాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలో జేఎన్టీయూ యూనివర్సిటీ రిటైర్డ్ ఫైనాన్స్ ఆఫీసర్ తాండ్ర విట్టల్ గారి 82 పుట్టినరోజు వేడుకలు తన వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సిరిసిల్ల సీనియర్ న్యాయవాదులు గంట అంజయ్య, కొల్లూరు చెంద్రశేఖర్, గొట్టి కిరణ్, ఆడెపు ప్రశాంత్, రమణ , వెంకట్ రెడ్డి డాక్టర్ శంకర్, డాక్టర్ రాజారాం, తదితరులు. పాల్గొన్నారు.




# బండి సంజయ్ పై ఠాణాలో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్

ముస్తాబాద్ మార్చి 26 (జనం సాక్షి):
హైదరాబాద్ లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై నిరాధారమైన, వ్యక్తిగత ప్రతిష్టను, కుటుంబ విలువను దిగజార్చే అనుచిత వ్యాఖ్యలు చేయడంపై చట్టరిత్యాచర్యలుతీసుకోవాలని ముస్తాబాద్ ఎస్సై సీహెచ్.గణేష్‌కి పిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు శీలం స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ గారిపై బీదర్ లో దొంగనోట్ల ముద్రణ ప్రింటింగ్ చేసినట్టు, ఆ నోట్లను ఎన్నికల్లో పంపిణీ చేశారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన నిరాధారమైన ఆరోపణలు కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చేకుట్రలో భాగమని, తను కేంద్ర మంత్రి అయినప్పటికీ కూడా ఇప్పటికీ తన మాట విధానంలో మార్పు రాలేదని ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడితే రానున్న రోజులలో తెలంగాణ ప్రజలు బండి సంజయ్ కి సరైన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యండి. జహంగీర్, బైతి నవీన్, పుల్లూరి శ్రీనివాస్, కోడె శ్రీను, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, ఉపాధ్యక్షుడు కరెడ్ల మల్లారెడ్డి, సురేష్, అనమేని వెంకటేష్, ఆంజనేయులు, మెంగని కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్యూరిఫైయర్ వితరణ చేసిన పూర్వ విద్యార్థులు



**ముస్తాబాద్ మార్చి 26( జనంసాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురుకు పదవ తరగతి 1984 85 పూర్వ విద్యార్థులు 65000 విలువ చేసే వాటర్ పూరిఫైయర్ వితరణ చేసిన పూర్వ విద్యార్థులు నార్ల శ్రీనివాస్, ఎల్లమల లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ కాజా, నసిరుద్దీన్, మద్ది రవి, ఏం శ్రీనివాసరావు, సతీష్ మింగని లింగన్న, వెలుమల ప్రభాకర్ రెడ్డి, బండారి మల్లేశం, ఎన్ గోపాల్ రావు, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి దూలం లక్ష్మీనారాయణ మాధవరెడ్డి, అందించారు. మండల విద్యాధికారి నిమ్మల రాజిరెడ్డి చేతులమీదికి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చారి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు,

## బీఎస్పీ జమ్మికుంట మండల అధ్యక్షునిగా దాసారపు మహేందర్...



**జమ్మికుంట, మార్చి 26 (జనంసాక్షి):**
బహుజన సమాజ్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు మంద సమ్మయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన దాసారపు మహేందర్ ను జమ్మికుంట మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ మారేపల్లి మొగిలయ్య , జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఈదునూరి రమేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు పెరుక శ్రీనివాస్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మంతెన సంపత్, కార్యదర్శి రేణిగుంట్ల రంజిత్, కోశాధికారి రాచపల్లి రమేష్, సీనియర్ నాయకులు గిన్నారపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలకు ఊస తిరుగుడు మోగి పురుగు తగిలి

# నష్టపోతున్న రైతులు..

### అటు వైపుచూడని వ్యవసాయ అధికారులు..







**గంభీరావుపేట మార్చి 26 (జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో, పంట పొలాలకు ముగిపురుగు, ఊస తిరుగుడు, వచ్చి పంట పొలాలు నష్టపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిలుక స్వామి, అనే రైతు దాదాపు 15 ఎకరాలు వరి పంట వేసినాడు, రెండుసార్లు మందు పిచికారి చేసిన, మోగిపురుగు ఊస తిరుగుడు, పోవటం లేదని, దీనివల్ల వేసిన పంటకు దిగుబడి రాక, రైతులు నష్ట పోతున్నామని , పంట పెట్టుబడి కూడా రాదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితోపాటు పల్లె బాలయ్య, అనే రైతు ఆరెకరాల పొలం వేసినాడు వేసిన పంటకు తెగులు తగిలి , దిగుబడి రాదని నష్టపోతున్నామని, దీనికి సంబంధించిన వ్యవసాయ అధికారులు ఇప్పటివరకు, అటువైపు, కన్నెత్తి చూసిన వైనం లేదు, ఏ మందు పిచికారి చేయాలో తెలవక, ఫర్టిలైజర్ షాపులో ఇచ్చిన మందులను వాడినామని అయినా పంట పొలాలకు పురుగు పోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు ఏం చేస్తున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఆఫీసులోనే కూర్చోవడం లేదా రైతుల పొలాలు పర్వేక్షణ చేయడం లేదని, మరి వ్యవసాయ అధికారులు రైతులకు తగు సూచనలు ఇస్తాలేరని, ఇంతవరకు పంటను ఇంత నష్టపోతున్న ఇటువైపు చూసిన వైనం లేదని, ఆఫీసులకే పరిమితమయ్యారని, రైతుల ప్రశ్నిస్తున్నారు. రైతే రాజు పేరుకే తప్ప పట్టించుకునే నాధుడు ఎవరు? పంట పొలాలకు సూచనలు ఎవరు ఇవ్వాలి. రైతులు ప్రశ్నిస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి, రైతులను ఆదుకోవాలని కోరారు.

# ఏఐటియుసి లో సివిల్ డిపార్ట్మెంట్ కార్మికుల చేరిక..

### కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన నాయకులు..




**గోదావరిఖని, జనం సాక్షి:**
సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న పలువురు కార్మికులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి లో చేరారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన చేరికల కార్యక్రమంలో వారికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని, ఎంతో మంది నాయకులు తమ జీవితాలను, ప్రాణాలను త్యాగం చేసి కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేశారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు ఏఐటియుసి పోరాటం వల్లనేనని వారు అన్నారు. కార్మిక వర్గ సంక్షేమం కోసం పోరాటం చేయకుండా ప్రభుత్వ పాలకులు, యాజమాన్యాలు హక్కులు అమలు చేయరని, కార్మిక వర్గ హక్కుల సాధన లో ఏఐటియుసి ముందుంటుందని వారు తెలిపారు. ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ లో చేరిన వారి లో సంధ్యారాణి, మంథని సతీష్ కుమార్, వేల్పుల రమేశ్, అవగాని పద్మ లు ఉండగా, సివిల్ డిపార్ట్మెంట్ ఏఐటియుసి నాయకులు ఆకునూరి శంకరయ్య, బిట్టి వెంకటేశ్వర్లు, అటికేటి రాజు, జెరిపోతుల దేవయ్య, మేకల లింగయ్య, తోట మల్లేష్, బొల్లి శ్రీనివాస్, దొడ్డుపల్లి సమ్మయ్య, దోరగండ్ల మల్లయ్య, సిపిఐ నాయకులు గౌతం గోవర్ధన్, తాళ్ళపెల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జిడికె.2, 2ఏ గనులను సందర్శించిన డిడిఎంఎస్

గోదావరిఖని, జనం సాక్షి:
సింగరేణి జిడీకే 2, 2ఏ ఇంక్లైన్ భూగర్భ గనిని బి. వెంకన్న డి.డి.యం.యస్ సందర్శించారు.ఈ సందర్భంగా భూగర్భ గనిలోని పని స్థలముమలను తనిఖీ చేయడం జరిగినది. భూగర్భ గనిలో ఎస్ఎస్ 13/2 ప్యానెల్ పని స్థలము ను సందర్శించి అక్కడ ఉన్న పని స్థలములలో పైకప్పు మరియు సైడ్‌లను భద్రతతో కూడిన రక్షణ చర్యలను ఎప్పటికప్పుడు జాగర్తగా గమనిస్తూ పటిష్టమైన సపోర్ట్ చేయాలనీ అధికారులకు సూపర్ వైజర్ లకు తెలిపారు. ఈ మధ్యనే డబ్ల్యు సీ ఎల్, సీ ఐ ఎల్ లో రూఫ్ %ద% సైడ్ ఫాల్ ప్రమాదాలు సంభవించాయని తెలిపారు. అటువంటి వాటికి ఆస్కారం లేకుండా భూగర్భ గనుల్లో పైకప్పు పడిపోవడం %ద% సైడ్ ఫాల్ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలనీ తెలిపారు. అనంతరం జిడీకే 2, 2ఏ ఇంక్లైన్ భూగర్భ గనికి సంబంధిత సర్వే రికార్డులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో బి. సాయి ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి, కె. చంద్ర శేఖర్, ఏజెంట్, డి.రమేష్ బాబు, సాట్యుటరి గని మేనేజర్ ఎస్ కె అల్లావుద్దీన్, గని మేనేజర్, డి.వెంకటేశ్వర్లు, సెప్టి ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది హత్యను ఖండించిన ఖని న్యాయవాదులు..

**- న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలి..**
**- బార్ అసోసియేషన్ డిమాండ్**

గోదావరిఖని, జనం సాక్షి:
హైదరాబాదులో న్యాయవాది ఇజ్రాయిల్ ను నడిరొడ్డుపై హత్య చేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. న్యాయ వ్యవస్థలో భాగంగా బాధితుల పక్షాన న్యాయం చేసేందుకు చట్ట పరిధిలో బాధితులకు రక్షణగా నిలిచేందుకు న్యాయవాదులుగా తమ వంతు బాధ్యత చేపడుతామని వ్యక్తిగతంగా ఎవరిపై మాకు ఎలాంటి ద్వేషం ఉండదని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి హేయమైన ఘటనలు జరగకుండా ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని సీనియర్ అడ్వకేట్ వేల్పుల మురళీధర్ యాదవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ సీనియర్ న్యాయవాదులు సిహెచ్ శైలజ, జూపాక వెంకటి, సంజయ్ కుమార్, పులిపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నాగిరెడ్డిపేట్ మార్చి 26 (జనంసాక్షి):** మండలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఉల్పే మల్లయ్య కుమారుడు మహేందర్ వివాహ వేడుకలు ఎల్లారెడ్డి ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో నిర్వహించడంతో అట్టి వివాహ వేడుకలకు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ పాల్గొని వంద సంవత్సరాల జీవితాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట ఆత్మకూర్ మాజీ ఎంపీటీసీ మూర్తి శ్రీనివాస్,నాయకులు జితేందర్ రెడ్డి,ఆదిమూలం సతీష్ కుమార్,ఏనుగుల నర్సింలు,జలంధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో సింగరేణి సంక్షేమాధికారి మృతి

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 26 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టులో గని సంక్షేమాధికారిగా విధులు నిర్వహిస్తున్న రాజు బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. కాలనిలో నివాసముంటున్న తన నివాసంలో ఆకస్మాత్తుగా గుండె పోటు రావడంతో వారి కుటుంబ సభ్యులు తెలుపడంతో హుటాహుటిన సింగరేణి ఆసుపత్రికి తరలించినప్పటికి అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఆయన మృతితో ప్రాజెక్టులో విషాదచాయలు అలుముకున్నాయి. పలువురు అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగుల ఆయన కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు.



## ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :** ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ దిశగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎండల తీవ్రత దృష్ట్యా చేసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు నియంత్రణ ప్రణాళికపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ రాష్ట్రం లోనే అత్యధికంగా ఉష్ణోగ్రతల నమోదు జిల్లాలలో పెద్దపల్లి మూడవ స్థానంలో ఉందని , ప్రజలు వడ గాల్పుల బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఆశా కార్యకర్తల నుంచి జిల్లా అధికారుల వరకు ప్రతి ఒక్కరి వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో తీసుకోవాలని అదనపు సూచించారు. గతంలో అధికంగా ఫీవర్ కేసులు నమోదైన ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీని విమర్శించే అర్హత ఐఎన్‌టియూసీ నాయకులకు లేదు



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 26 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీనిగానీ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్నిగానీ విమర్శించే అర్హత ఐఎన్‌టీయూసీ నాయకులకు లేదని టీబీజీకేఎస్ ఆర్జీ-2 డివిజన్ ఉపాధ్యాక్షుడు అయిలీ శ్రీనివాస్, కేంద్ర ఉపాధ్యక్షుడు చెరుకు ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ బేతి చంద్రయ్యలు అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు కార్మిక సంఘం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వంతో మాట్లాడి ఎన్నో కార్మిక ప్రయోజనాలను ఇప్పించిన చరిత్ర టీబీజీకెఎస్, టిఆర్ఎస్ పార్టీలని గౌరవాధ్యక్షురాలు కవిత, మాజీ సీఎం కేసీఆర్‌లతో మాట్లాడి జాతీయ కార్మిక సంఘాల వల్ల పెండింగ్‌లో ఉన్న 3400 మంది డిపెండెంట్‌లకు ఒకే దఫా ఉద్యోగాలు ఇప్పించడం, గత ప్రభుత్వాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలని కారుణ్య నియమాకాల పేరు మీద 14,000 మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇప్పించడం ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 4800 ఉద్యోగాలు ఇవ్వడం, ఏదైనా ప్రమాదవశాత్తు కార్మికుడు చనిపోతే 20 లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ ఇప్పించడం, ఆన్ డ్యూటీలో నాచురల్ డెత్ జరిగిన కార్మిక కుటుంబానికి 15 లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్, లాభాల వాటాను 16శాతం నుండి 32 శాతం వరకు పెంచడంవంటివి ఇప్పించడం జరిగిందన్నారు. వన్ పర్సెంట్ విద్యుత్ చార్జీలను రద్దు చేయడమే కాకుండా ఏసీ కనెక్షన్లకు విద్యుత్ ఫ్రీగా ఇవ్వడం, 10లక్షల ఇంటి రుణానికి వడ్డీ తిరిగే చెల్లించడం, ఇలా కార్మికులకు ఎన్నో ప్రయోజనాలను చేకూర్చడం జరిగిందన్నారు. గత యూనియన్ల కంటే భిన్నంగా కార్మికులను సమ్మెకు పిలుపులు ఇవ్వకుండానే ఎన్నో ప్రయోజనాలు ఇచ్చిన చరిత్ర టీబీజీకెఎస్‌దేనని తెలిపారు. టీబీజీకెఎస్‌ని, బీఆర్ఎస్‌నిపార్టీని విమర్శిస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు.

## జూనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ కల్పించాలని వినతి



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 26 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియాలోని వివిధ విభాగాల్లో గత ఐదు సంవత్సరాలుగా యాక్టింగ్ చేస్తున్న జనరల్ మజ్దూర్లకు జూనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ కల్పించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్‌ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో గుర్తింపు సంఘ నాయకులను కలిసి వినతి పత్రాన్ని అందజేసి తాము గత ఐదు సంవత్సరాలుగా యాక్టింగు జూనియర్ అసిస్టెంట్‌గా వివిధ విభాగాల్లో పని చేస్తున్నామని, గుర్తింపు సంఘంగా మమ్ముల్ని జూనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ ఇప్పించాలని కోరడం జరిగిందన్నారు. దీనిపై బ్రాంచ్ నాయకులు వారికి ఖచ్చితంగా ఈ సమస్య పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రమోషన్ ఇప్పించడానికి గుర్తింపు సంఘంగా తగిన కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యాక్షుడు ఎల్. ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ బీ. అన్నారావు, అసిస్టెంట్ సెక్రెటరీ గంధం సాంబశివరావు, డిపార్టుమెంటు సెక్రెటరీ సీహెచ్. మహేందర్, లోకేష్, విక్రమ్, సమత, కావ్య, జయ, దేవేందర్, రాంసాగర్, కె. తిరుపతి, ఈ. తిరుపతి, సంతోష్, సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా

## పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :** యాసంగి మార్కెటింగ్ సీజన్ జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు ఉండేటట్లుగా చూసుకోవాలని అన్నారు.నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్ళు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదని అలా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్ల ను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 28న ఆర్మీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకై ఎంపిక

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :**
మార్చి 28న ఆర్మీ రిక్రూట్మెంట్ లో రాత పరీక్షకు మరియు ఫిజికల్ టెస్టుకు ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులకు ఫిజికల్ %ండ% మెడికల్ టెస్ట్ నిర్వహించ పడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని నిరుద్యోగ యువత వరకు ఉద్దేశంలో పెట్టుకొని ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ అభ్యర్థులకు ఉచిత దేహదారుఢ్య, మెడికల్, వ్రాత పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత రాత పరీక్షకు సంబంధించిన మరియు శరీర దారుఢ్యము కి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మార్చి 28న అర్హత కలిగిన అభ్యర్థులకు ఉచితంగా ఫిజికల్ టెస్ట్, మెడికల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సాధించాలని, దీనికి 17 1/2 నుంచి 21 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని,ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా స్టేడియం కి వచ్చి పరీక్షలో పాల్గొనవచ్చును కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పూజా తప్పకుండా పాటించాలి

### పెద్దపల్లి ఆర్డీవో బి.గంగయ్య

**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :**
ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పూజా తప్పకుండా పాటించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు.బుధవారం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఇట్టుక బట్టిల ఓనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీల ఓనర్లతో సంబంధిత శాఖ అధికారులు అవగాహన సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు, ఉత్తర్వులు, ఇటుక బట్టీల నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి డివిజన్ లో ఉన్న ఇటుక బట్టీల ఓనర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా పరిశ్రమల అధికారి , మైనింగ్ శాఖ ఉప సంచాలకులు, లేబర్ అధికారి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి

### - మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలో అన్ని వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా బుధవారం కమిషనర్ ఆకుల వెంకటేష్ పలు వార్డులో పర్యటించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రతిరోజు రెండు వార్డులో శానిటేషన్ డ్రైవ్ చెయ్యడం జరుగుతుంది అని ప్రతిరోజు వార్డులో మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది,చెత్త ఆటో రిక్షా,చెత్త ట్రాక్టర్లు వస్తున్నప్పటికీ వార్డు ప్రజలు చెత్తను,ప్లాస్టిక్ కవర్లు,సీసాలు మురికాలువలో పడివేస్తున్నారని వాటి వల్ల మురికినీరు వెళ్లకుండా మీఇంటి ముందే నీరు నిలిచి దోమలు ఏర్పడి రోగాల బారిన పడతారని అన్నారు దయచేసి పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి చెత్త రిక్షాలకు చెత్తను,ప్లాస్టిక్ కవర్లను,సీసాలను వేరుచేసి అందజేయాలని అన్నారు. అలాగే అమర్ నగర్ నుండి పెద్దమజిద్ వరకు జరుగుతున్న అమృత్ 2 పైప్ లైన్ పనులను ఏఈ సతీష్ గారితో కలిసి పరిశీలించారు పైప్ లికేజ్ పనులను త్వరగా పూర్తి చేసి పట్టణప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని వాటర్ సప్లై అధికారులను ఆదేశించారు ఈకార్యక్రమంలో ఏఈ సతీష్, వార్డు ఆఫీసర్ సుధీర్,వర్క్ ఇన్స్పెక్టర్ బండి అనిల్ కుమార్,మున్సిపల్ సిబ్బంది బొంగోని అనిల్,వునుకొండ మధు పాల్గొన్నారు.

## పూసాలలో ఘనంగా బొడ్రాయి భూలక్ష్మి మహాలక్ష్మి, పోచమ్మ తల్లి తిరుగు బోనాలు

- దేవాలయానికి పోటెత్తిన భక్తులు..
- అమ్మవారికి ఒ డి బియ్యంబోనాలు సమర్పించిన మహిళలు. పాల్గొన్న ప్రజాప్రతినిధులు మహిళలు





**సుల్తానాబాద్, మార్చి 26 (జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధి లోని పూసాల, బొడ్రాయి ,మహాలక్ష్మి, భూలక్ష్మి, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గత సంవత్సరం నిర్వహించగా, అందులో భాగంగానే బుధవారం పోచమ్మ తల్లికి తిరుగు బోనాల తో ప్రతి ఇంటి ఇంటికి బోనం చేసి శివసత్తుల పూనకాలతో డప్పు చప్పుల్లతో పురవీధులు గుండ తిరుగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం, ఒ డి బియ్యం, సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో బైండ్ల పూజారులచే బొడ్రాయి విగ్రహాలకు అలంకరణ చేసి పట్నం వేసి గావు పట్టి బలి కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో, ఊరిలోకి ఎటువంటి దుష్టశక్తులు, క్షుద్ర శక్తులు, అకాల మరణాలు, సంభవించకుండా ఉండాలని కోరారు. కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలు వందలాది మంది అన్ని వర్గాల ప్రజలు బొడ్రాయి పోచమ్మ తల్లి బోనాలపండుగ లో పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల లావణ్య మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, దేవాలయ చైర్మన్ వేగోళం శంకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, ఉస్టెం రవీందర్,ఉస్టమ్, గణేష్, మాజీ ఎంపిటిసి సభ్యులు కంకణాల ఆశాలు, సిద్ధ తిరుపతి, పురం రమణ, వలస నీలయ్య, మాజీ సర్పంచ్ లంక శంకర్, వలస భాస్కర్, పురం ప్రేమ్ చందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, తిరుపతి రెడ్డి, రంగారెడ్డి, మల్లారెడ్డి, బొడ్రాయి కమిటీ సభ్యులు పెద్దలు అన్ని కుల సంఘాల ప్రజాప్రతినిధులు పుర ప్రముఖులు, కులసంఘాల ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ లు యువతి యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## అమృత్ తూలియా ఆనంది "టీ"స్టాల్ ప్రారంభించిన ఏసిపి .జి కృష్ణ

**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని మజీద్ చౌరస్తాలో బుదవారం అమృత్ తూలియా ఆనంది టీ స్టాల్ ను ప్రారంభించిన పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, ఈ కార్యక్రమం లో సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్ ఐ లక్ష్మణరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ సయ్యద్ మస్రత్ షాపు యజమాని దున్నపోతుల శ్రీనివాస్ మరియు జగదీష్ సయ్యద్ అతిఫ్ బాలస్వామి సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణకు పోరాట వేదిక ఏర్పాటు

**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదికను ఏర్పాటు చేశారు.బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముడిమడుగుల మల్లన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ ప్రజా సంఘాలు,అస్థిత్వ సంఘాలు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని వేదిక కన్వీనర్లుగా ముడిమడుగుల మల్లన్న,మర్రి వెంకట స్వామి,తాళ్లపల్లి లక్ష్మణ్,వెంకట మల్లయ్య,రాజమల్లయ్య,రామిళ్ల బాపు,జిన్నాం ప్రసాద్,లెనిన్,బాలసాని రాజయ్య,దండు అంజన్న,బాపన్న, సతీష్,కొయ్యడ సృజన్,గుమ్మడి కొమురయ్య,శ్రీపతి రాజగోపాల్,టి. రత్నకుమార్,కె.విశ్వనాథ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్,పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అటవీ సంపదను కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంద ని,దీనివల్ల ఆదివాసీలపై దాడులు, హత్యలు,అత్యాచారాలు పెరుగుతున్నాయని వారు ఆరోపించారు.ఏప్రిల్ 20న కరీంనగర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు జూపాక శ్రీనివాస్,గుమ్మడి వెంకన్న,పొన్నం రాజమల్లన్న,బొడ్డుపల్లి రవి,పులిపాక రవీందర్,వెల్తురు సదానందం,నారా వినోద్,రెడ్డిరాజుల సంపత్,తదితరులు పాల్గొన్నారు.





## పార్లమెంటు ముట్టడి కార్యక్రమం లో పెద్దపల్లి కాంగ్రెస్ యూత్ నాయకులు



**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :** జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా నాయకులు పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ డిల్లీలో ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేసి దేశవ్యాప్తంగా నిరుద్యోగం లేకుండా చేస్తామని హామీ ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేరం జరిగిన 24 గంటలలో దొంగతనం కేసుని చెందించిన పెద్దపల్లి పోలీస్‌లు

◆ కేసు వివరాలు వెల్లడించిన ◆ డిసిపి పి.కరుణాకర్





**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :**
ఈనెల 24న రాత్రి పెద్దపల్లి పట్టణం లోని పైడబజార్ లో ఉన్న బంగారు షాప్ షటర్ తాళంను గుర్తు తెలియని దొంగలు పగలగొట్టి షాప్ కౌంటర్ నందు గల బంగారు పుస్తెల తాడు, 330 బంగారు గుండ్లు, మొత్తం 2,50,000/- రూపాయల విలువ చేసే 100 గ్రాముల బంగారు వస్తువులు మరియు 40,000/- రూపాయల నగదును దొంగలించుకొని వెల్లినారని షాప్ యజమాని దేవరకొండ కరుణాకర్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పెద్దపల్లిపోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ పర్యవేక్షణలో 2 టీం లను ఏర్పాటు చేసి వారు సీసీ కెమెరాల సహాయం తో మరియు సాంకేతికతను ఉపయోగించి బుదవారం నిందుతురాలిని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా డీసీపీ పి కరుణాకర్ కేసు వివరాలు మీడియా ముందు వెల్లడించారు.- నేరస్తురాలి వివరములు : లోకిని తిరుమల,భర్త గోపాల్, స్వస్థలం: వీణవంక మండలం భేతిగల్ గ్రామం, ప్రస్తుతం కూనారం రోడ్, పెద్దపల్లి లో ఉంటున్నారు. రికవరీ చేసిన సొమ్మును, దొంగతనానికి ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నమని తెలిపారు.నిందుతురాలు హెూటల్ లో పనిచేసి గత 2 నెలలనుండి హెూటల్ లో పని చేయడం ఇష్టం లేక కాలిగా ఇంటి వద్దనే ఉంటున్నది. ప్రస్తుతం తన ఖర్చులకు మరియు అవసరాలకు డబ్బులు లేక ఇబ్బంది పడుతుండడంతో ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడించారు.సీసీ కెమెరాల సహాయం తో మరియు సాంకేతికతను ఉపయోగించి నిందుతురాలిని గుర్తించి పట్టుకోవడం జరిగిందని అన్నారు.నేరం జరిగిన 24 గంటలలో కేసుని చెందించి నిందుతురాలిని పట్టుకొన్న పెద్దపల్లి సిఐ కె.ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్ ఐ . జె లక్ష్మణ్ రావు, మల్లేశం మరియు సిబ్బంది ఏ ఎస్ ఐ తిరుపతి, కానిస్టేబుల్స్ కె.ప్రభాకర్, ఎం. అనిల్ కుమార్, రాజు, రమేష్ లను పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ అభినందినచినారు.



## నూతన జిల్లా బిజెపి నాయకులకు ఘన స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు

**సుల్తానాబాద్,మార్చి 26(జనంసాక్షి) :**
భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి అధ్వర్యంలో నూతన జిల్లా బిజెపి కమిటీ నియామకంలో, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బిజెపి సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు, జిల్లా బిజెపి కార్యదర్శిగా సౌదరి మహేందర్ యాదవ్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులుగా చాతరాజు రమేష్, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులుగా వెగోలపు శ్రీనివాస్ గౌడ్ నియామకం అయిన సందర్భముగా బుధవారం సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్వర్యంలో నూతన జిల్లా బిజెపి నాయకులకు బిజెపి శ్రేణులు, అభిమానుల మధ్య టపాసులు పే ల్చి పూలదండ, శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భముగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు మాట్లాడుతూ,మాయొక్క నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులకు, రాష్ట్ర, జిల్లా మండల పట్టణ బిజెపి నాయకులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. మాయొక్క బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి అధిక సంఖ్యలో బిజెపి స్థానాలు కైవసం చేసుకుంటామని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కాడారి అశోక్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆమని రాజేంద్రప్రసాద్, తిరుపతి, గజ బిం కార్ పవన్, అల్లంకి రాజు, చిట్టవేణి సదయ్య, కందునూరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.సుల్తానాబాద్ బిజెపి జిల్లా, మండల, పట్టణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్

**ఎలిగేడు,మార్చి 26(జనంసాక్షి) :**
మండలం లోనిముప్పిరితోట గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర యువ నాయకులు ఏ గోలపు సదయ్య గౌడ్ పాల్గొని, ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ గోలపు సదయ్య గౌడ్మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో,పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో సబితం, ముప్పిరితోట గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు పురేళ్ల శ్రీనివాస్ గౌడ్,సుద్దాల సతీష్ గౌడ్,చీకటి సంతోష్ గౌడ్,పొడేటి చంద్రయ్య గౌడ్,మెట్టు రాజయ్య గౌడ్,నారగొని కుమార్ గౌడ్,పురేళ్ల సాయి కుమార్ గౌడ్,కోదాటి రమణ రావు,గౌడ కులస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల సమస్య కోసం ఎంత దూరమైనా వెళ్తాం..

**హుజురాబాద్, మార్చి26 (జనంసాక్షి):**
హుజురాబాద్ జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇళ్ల సమస్య పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్తామని హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ లు అన్నారు. బుధవారం హుజరాబాద్ లోని సాయి రూప గార్డెన్లో ఏర్పాటుచేసిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు పొందామని, వాటిలో నిర్మాణం కూడా పూర్తి చేసామన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నివేషన స్థలాలపై ఉన్న సమస్యలను పరిష్కరించే వరకు పోరాడుతామన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తో మరో మారు సంప్రదింపులు చేస్తామని, సానుకూలంగా స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీని కళారవళి అసోషియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, కే సి రెడ్డి నరసింహారెడ్డి, మక్సుద్, భరణి కుమార్, పిల్లల సతీష్, వేల్పుల సునీల్, ముషకే శ్రీనివాస్, కేదాసి శ్రీధర్, కుమార్, పబ్బ తిరుపతి,మహేష్, సత్యరాజ్, పోతరాజు సంపత్, కుడికా ల సాయి, కే శ బోయిన స్వామి,సమ్మెట సతీష్, బొడ్డు శ్రీనివాస్, తాటిపాముల దేవేందర్, అజీమ్,బాబు, రాజు,కళా రవళి అసోసియేషన్ నాయకులు విష్ణుదాస్ గోపాలరావు, వంగల హనుమంత్, పుల్లూరి ప్రభాకర్ రావు, కన్నన్ దూరే రాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్పందించారు..నీటివసతి కల్పించారు

**నిజాంసాగర్ మార్చి 26 (జనంసాక్షి)**
ఇటీవల 'సమస్యల వలయంలో తండాలు' అనే కథనం జనం సాక్షి పత్రికలో ప్రచరితమవగా వార్త కు స్పందించి గురువారం నాడు తాండ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో గంగాధర్ జగదాంబ ఆలయ ఆవరణలో బోరు మోటర్లు మరమ్మతులు చేసి నీటి వసతిని కల్పించారు. సుమారు 20 మంది సేవాలాల్ మహారాజ్ స్వామి దీక్షలు ధరించి ఆలయంలో ఉంటున్నారు గత కొన్ని నెలలుగా బోరు మోటారు చెడిపోవడంతో నీటి సమస్యలు ఎదుర్కొంటున్నట్టు వారు జనం సాక్షి పత్రిక ద్వారా తెలిపారు. తమ సమస్యలు పరిష్కారం లభించడంతో తండావాసులు, స్వాములు ఆనందం వ్యక్తం చేశారు.

## చిగురుమామిడిలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమం

**చిగురుమామిడి, మార్చి 26(జనంసాక్షి)**
మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించాలనే మూడు సూత్రాలతో దేశవ్యాప్తంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం చేయాలని, రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ, మండల మహిళా అధ్యక్షురాలు పోలు సప్న, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బోడిగే పరశు రాములు, ఎండీ కుతుబుద్దీన్, ఓరుగంటి భారతీదేవి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే పరశురాములు, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోడు భూముల రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26 (జనంసాక్షి)**
తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతిరాం నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం గిరిజన సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పోడు రైతుల ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతిరాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పోడు రైతులకు 14,000 ఎకరాలు 9 వేలమంది రైతులకు పోడుపట్టాలిచ్చారని కానీ వారికి బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదని వ్యవసాయం చేసుకోవడానికి రుణాలు అడిగితే ఇవ్వమని చెప్పారని,, జిల్లా కలెక్టర్ స్పందించి పోడు రైతులకు అందరికీ క్రాప్ లోన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణాలు ఇవ్వకపోతే జిల్లావ్యాప్తంగా పోడు రైతుల ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ హాజరై మాట్లాడుతూ పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసామని, ఈ పట్టాలను నిలబెట్టుకోవడానికి గిరిజనులు రైతులు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని ఈ పోరాటాలకు సిపిఎం పార్టీ ఎల్లప్పుడు సంపూర్ణ మద్దతు ఉంటుంది.